

# అదికాదే

ఏమీ ఒద్దమ్మా చదవాలని లేదు ఏం చెయ్యొద్దమ్మా తిందామని లేదు ఎవరూ రావొద్దమ్మా చూడాలని లేదు అలాగ అడగొద్దమ్మా పాడాలని లేదు ఎక్కడికీ రమ్మనకే వెళ్ళాలని లేదు ఏదీ తేవొద్దు సుమీ కావాలని లేదు ఎక్కళ్ళేని మెట్లమ్మా ఇంక ఎక్కాలని లేదు ఏం దేవుళ్ళమ్మా మొక్కాలని లేదు ఏం అడగొద్దన్నా నా చెప్పాలని లేదు ఏమీ చెప్పొద్దమ్మా ఇంక విందామని లేదు ఎవర్నీ పిలవొద్దమ్మా కలవాలని లేదు ఊరికే తట్టొద్దమ్మా తెరవాలని లేదు ఏం జ్ఞాపకాలమ్మా తలవాలని లేదు ఎందుకిన్ని తెస్తావు నమ్మాలని లేదు ఏం చెయ్యమనకమ్మా ఇంకక్కర్లేదు ఎవరిమీదా కాదమ్మా నామీదే నాకు ఎందుకెందుకనకమ్మా ఎంచేతో తెలీదు.